# హుజురాబాద్ చిరు వ్యాపారులకు ప్రణవ్ అభయ హస్తం

**– కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితెల ప్రణవ్**

హుజురాబాద్ జూలై 16(వాయిస్ టుడే) : హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా ఎదురుగా పాపారావు బందులో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన చిరు వ్యాపారుల సమస్యను జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి బాధితులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఓడితెల ప్రణవ్ హామీ ఇచ్చారు. మంగళవారం ఉదయం రాత్రి దగ్ధమైన చిరు వ్యాపారుల దుకాణాలను వోడితల ప్రణవ్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సందర్శించి పరిశీలించారు. బాధితులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే వారికి పునరావాసం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య పాలకవర్గ సభ్యులను కోరారు. అగ్నిప్రమాదంలో కాలిపోయిన షాపులను పునర్నిర్మానానికి కృషి చేస్తానని, పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి త్వరలోనే సమస్య తీసుకువెళ్తానని చెప్పారు. అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున



అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ప్రణవ్ స్పష్టం చేశారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా కూడలిలో అగ్ని ప్రమాదానికి గురైన చిరు వ్యాపార సముదాయాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, స్థానిక హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు ఇతర నాయకులు కార్యకర్తలతో కలిసి సందర్శించారు. ప్రధానంగా పండ్ల వ్యాపారుల దుకాణాలతో పాటు ఇతరత్రా షాపులు అగ్ని ప్రమాదానికి గురవడంతో మంగళవారం ఉదయం ఘటన స్థలాన్ని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించి వ్యాపారులకు సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు, పండ్ల వ్యాపారుల షెడ్లు అగ్ని ప్రమాదానికి గురవడం విచారకరమన్నారు. చిరు వ్యాపారాల పండ్ల దుకాణాలకు సోమవారం రాత్రి నిప్పంటుకుని దుకాణాలు కాలిపోవడంతో ఇక్కడి వ్యాపార సముదాయ ప్రాంతం పూర్తిగా మంటల్లో చిక్కుకపోయిందని, ఇక్కడ వ్యాపారాలు చేసుకునే వారందరికీ తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందన్నారు. ప్రమాద సంఘటనపై స్థానిక అధికారులతో మాట్లాడటం జరిగిందని, ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నష్టపోయిన వ్యాపారులందరికీ తగిన న్యాయం చేయాలని కోరడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్ లు పైళ్ల వెంకట్ రెడ్డి, నల్ల సుమన్, జిల్ల కార్యదర్శి బింగి కరుణాకర్, ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు ,ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు రావుల వేణు , జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ , ఉపాధ్యక్షులు సబ్బని రమేష్, యాంషాని శశిధర్ , ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గంట సంపత్ , ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బోరగాల సారయ్య, నాయకులు తిరుపతి, కోలిపాక వెంకటేష్ ,దేవేందర్,నరాల రాజశేఖర్ ,గుర్రం సంతోష్, హరీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు ఆయిల్ ఫామ్‌పై అవగాహనా సదస్సు

భీమదేవరపల్లి వాయిస్ టుడే జూలై 16 : మండలంలోని ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటి ఆవరణలో మంగళవారం కే ఎన్ బయో సైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ తోటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస రావు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ సాగుచేసే రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, 100% భరోసా కల్పిస్తుందని అన్నారు. వరంగల్, హనుమకొండ జిల్లాలో 7500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు సాగు అవుతున్నాయని అన్నారు. సాగు చేసే రైతులకు మద్దతు ధర కోసం టన్నుకు రూ.15,000/–లు అందించాలని కేంద్ర ప్రభుత్వంపై వివిధ రాజకీయ పార్టీలు ఒత్తిడి తీసుకువస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం ఫాం ఆయిల్ ధర టన్నుకు రూ.13,000/– వరకు ఉందని అన్నారు. కె.యన్ బయోసైన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కుశాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి 500 ఎకరాలకు ఒక కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ఫాం ఆయిల్ గెలల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూమిని కెటాయిస్తే ఈ ప్రాంతంలో ఫాం ఆయిల్ ఫ్యాక్టరిని ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇందుకు త్వరలోనే సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిదులతో సమావేశం కానున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం జైన్ కంపెని జనరల్ మేనేజర్ స్టేట్ టెక్నికల్ హెడ్ యస్. భవాని ప్రసాద్ మాట్లాడుతూ, రైతులు ఫాం ఆయిల్ తోటలకు తీసుకోవలసిన యాజమాన్య పద్దతులు, డ్రిప్పు ద్వారా ఎరువులు పంపే విధానాన్ని రైతులకు వివరించారు. అనంతరం ఇఫ్కో ఫీల్డ్ ఆఫీసర్, హనుమకొండ జె. అక్షయ్ రెడ్డి ఇఫ్కో కంపెని వారు ములుకనూరు సంఘానికి ఇచ్చిన రెండు డ్రోన్ల పని తీరు గూర్చి వివరిస్తూ, వాటిని సంఘ సభ్యులకు అందుబాటులో సంఘం ప్రధాన కార్యలయంలో అందుబాటులో ఉంచామని, రైతులు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన శాఖ అధికారిణి మానస, మండల వ్యవసాయ అధికారి యం.డి అఫ్జల్ పాష, సంఘ జనరల్ మేనేజర్ యం. రాంరెడ్డి, సంఘ కార్యవర్గ సభ్యులు, సంఘ వ్యవసాయ అధికారులు మరియు సంఘ సభ్యులు, ఎల్కతుర్తి మండల ఆయిల్ ఫామ్ రైతులు ఎడ్ల రవీందర్ రెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## సి ఇ ఐ ఆర్ ద్వారా ట్రేస్ చేసి మొబైల్ పట్టుకున్న ఎస్సై అనిల్

వాయిస్ టుడే ఇబ్రహీంపట్నం ప్రతినిధి జులై :16 ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని బాస రాము S/o గంగాధర్ తన మొబైల్ ను గత నెల రోజుల క్రితం పోగొట్టుకోవడం జరిగింది వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా CEIR సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ టెక్నాలజీ ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా ట్రేస్ చేసి మొబైల్ తీసుకువచ్చి అతనికి పోలీస్ స్టేషన్ లో అందించడం జరిగిందని ఎస్సై ఏ అనిల్ తెలిపారు. బాధితుడు తన మొబైలు అప్పగించడంతో సంతోషం వ్యక్తపరుస్తూ ఎస్సై అనిల్ కు ధన్యవాదాలు తెలిపినారు.




## మనసున్న మారాజు పెద్ది వెంకట నారాయణ గౌడ్



భీమదేవరపల్లి వాయిస్ టుడే జులై 16: ఆపదలో ఎవరున్నా ఆదుకునే నైజంభీమదేవరపల్లి గ్రామము చెందిన పుల్ల రాజయ్య GP పంపు డ్రైవర్ మాచర్ల రజిని మరియు మోకానపల్లి వీరలక్ష్మి మరణించగా నిరుపేద కుటుంబం కావడంతో కాంగ్రెస్ నాయకులు పెద్ది వెంకటనారాయణ సహారంతో పెద్ది వసంత మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో బాధితురాలు మూడు కుటుంబాలకు 50 కిలోల బియ్యం అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు ఆపదలో ఉన్నాం ఆదుకోమంటూ వేడుకోగానే స్పందించే గుణం నిరుపేద కుటుంబాలకు పెద్దదిక్కు అండగా వస్తున్న మా రాజుగా పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, నిలుస్తున్నారు కార్యక్రమంలో భీమదేవరపల్లి మండలకాంగ్రెస్ నాయకులు చిట్టంపల్లి ఐలయ్య శేఖర్ గుప్తా ఊస కోయిల ప్రకాష్ ఆదరి రవి గ్రామ కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి సదానంద గౌడ్ మాచర్ల సదానంద గౌడ్ డబ్బా శంకర్ సాతు వెంకటయ్య ఎలకపల్లి శ్రీహరి చాగంటి వెంకటేశ్వర్లు పచ్చునూరి కర్ణాకర్ మాచర్ల కుమార్ స్వామి ఎల్కేపల్లి శ్రీనివాస్ దుబాయ్ కుమార్ ముడిదొడ్డి సదానందం కుమార్ ఎర్ర రాజేష్ అల్లాగొండ సదానందం లింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ వంట, అంగన్వాడి బాట

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ జూలై16(వాయిస్ టుడే) మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు అమ్మ వంట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ కొత్తపేట అంగన్వాడి కేంద్రంలో సోమవారం ప్రారంభించారు అమ్మ వంట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు పిల్లలు, తల్లులతో అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు ఆకుల విజయలక్ష్మి కల్లేపల్లి సుగుణ మంద సులోచన మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు చిన్నపిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో పోషక విలువలతో కూడిన మంచి ఆహారాన్ని అమ్మనుమర్పించే విధంగా వండి పెట్టడం జరుగుతుందని ఆటపాటలతో చిన్నారులకు ఉచిత స్కూల్ విద్యను అందిస్తాం అని తెలిపారు. చిన్ననాటి నుండి ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ మెలికలను నేర్పిస్తామని అని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి నెల పిల్లల ఎత్తు బరువులను తూకం వేసి వారికి ఎలాంటి పోషక ఆహారాలను అందించాలి అని తల్లితండ్రులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అందువలన ప్రతి ఒక్కరు చిట్టి చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు తప్పకుండా పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల పొలం బాట

**వ్యవసాయం పై అవగాహన కలిగి ఉండాలి: చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ జూలై17(వాయిస్ టుడే) రైతే దేశానికి వెన్నుముక అని, దేశంలో డెబ్బై ఐదు శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. ఆహారం ఉత్పత్తికి రైతులు పడే శ్రమను ప్రత్యక్షంగా చూసేందుకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఐదో తరగతి విద్యార్థులు మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి పొలం బాట పట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ మాట్లాడుతూ, పుస్తకాలతో కుస్తీ పట్టి, ఆ తరగతి గదులకే పరిమితం కాకుండా, వ్యవసాయ జీవనం, తమ ప్రాంతంలో పండే పంటలను విద్యార్థులకు వివరించడానికి, క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడానికి పంట పొలాలకి తీసుకెళ్లామని, ఈ రోజుల్లో పిల్లలకు వ్యవసాయం పట్ల అవగాహన లేకుండా పోతుందని, పిల్లలకు ప్రత్యక్షంగా వరి నాటు వేసే విధానాన్ని చూపించడానికి తీసుకొని రావడం జరిగిందని అన్నారు. వ్యవసాయంపై విద్యార్థి దశ నుంచి అవగాహన ఉండాలని అన్నారు. విత్తనాలు చల్లి వరి నాటు నుండి పంట చేతికి ఎలా వస్తుందో విద్యార్థులకు వివరించామని అన్నారు.



## ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థను మరోసారి రుజువు చేసిన హుజూరాబాద్ పోలీస్

**అగ్ని ప్రమాద బాధిత చిరు వ్యాపారులకు పోలీసుల చేయూత..**
**ఆర్థిక సాయం అందజేసిన ఏసిపి శ్రీనివాస్ జి.**

హుజూరాబాద్ జూలై 16(వాయిస్ టుడే): సోమవారం రాత్రి హుజురాబాద్ అంబేద్కర్ కూడలిలో గల పాపారావు బొందలో ఉన్నటువంటి చిరు వ్యాపారుల పండ్ల దుకాణాలు అగ్ని ప్రమాదంలో కాలిపోయి ఆర్థికంగా నష్టపోయిన చిరు వ్యాపారులకు హుజురాబాద్ పోలీసులు మానవత్వం చాటుతూ అండగా నిలిచారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి మంగళవారం సాయంత్రం తన కార్యాలయంలో రెక్కాడితే గానీ డొక్కాడని 10 మంది అగ్ని ప్రమాద బాధితులను గుర్తించి ఒక్కొక్కరికి తక్షణ సహాయంగా రూ. 3000 చొప్పున 30,000 నగదును పదిమందికి అగ్ని ప్రమాదం సంభవించిన చిరు వ్యాపారుల జీవనోపాధి లేకుండా చేయడం అత్యంత బాధాకరమని, తమ వంతుగా ఏదో ఉడుత భక్తిగా ఆర్థిక సాయం చేసామని ఏసిపి అన్నారు. అగ్ని ప్రమాదం తీరుపై ఏసిపి శ్రీనివాస్ జి సమీపంలోని సీసీ కెమెరాల ఆధారంగా పూర్తిస్థాయి దర్యాప్తునకు విద్యుత్ ఘాతం ప్రభుత్వపరంగా ఆదుకునేలా సహకరిస్తామని, ఏదైనా కావాలని చేసినట్లయితే ఎంతటి వారినైనా విడిచిపెట్టేది లేదని ఎస్సై తెలిపారు. బాధితులు మనోవేదనకు గురికాకుండా, ఆర్థికంగా కృంగిపోకుండా ఉండేందుకు సబ్ డివిజన్ పోలీసుల సహకారంతో బాధితులకు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్, జమ్మికుంట టౌన్ సిఐలు బొల్లం రమేష్, వి రవి, సబ్ డివిజన్‌లోని ఎస్ఐలు, అగ్నిప్రమాద బాధితులు ఉన్నారు.



## మండల కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 16: భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ 64వ జన్మదినం సందర్భంగా బోయిన్పల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు కూడా రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు పతా రామకృష్ణ కి రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాములు, చొప్పదండి నియోజకవర్గం చారి బిజెపి సీనియర్ నాయకులు క్యాతం తిరుపతిరెడ్డి,మండల ఉపాధ్యక్షులు బోగోజి గంగాధర్ చారీ, మారం ఉపేందర్, తుమ్మన కిరణ్ కుమార్,బోటుకు తిరుపతి, బోయిని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్‌లో ఘనంగా డాజిలే ఉత్సవాలు

కరీంనగర్ జులై 16(వాయిస్ టుడే )విద్యార్థులకు ప్రాథమిక విద్య చాలా విశిష్టమైనదని దాని ప్రభావం విద్యార్థులపై చాలా గొప్పగా మరియు ఫలదాయకంగా ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి స్థానిక భగత్నగర్లోని అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్లో ప్రపంచ డాజిల్ డే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ వేడుకలను చాలా వినోదాత్మకంగా ఆలోచింపచేసే విధంగా వివిధ భోదనా పద్ధతుల ద్వారా విద్యార్థుల్లో ఆసక్తిని కలిగించి విషయాలను గుర్తు పెట్టుకునేలా చేశారు. ప్రత్యేకంగా చిన్నారులకు వివిధ రకాల వస్తువల ద్వారా ఆసక్తిని కలిగించి ఉషారుగా చేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు సమాజంలో వెలువడుతున్న మార్పుల గూర్చి తెలియజేవల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలుపుతూ డాజిల్ డే చాలా వినూత్నమైన వేడుకలని దీని ద్వారా భేదం చూపెట్టే విధానాలు కూడా తెలుసుంటారని తెలిపారు.

దీని ద్వారా ప్రతిఒక్కరు వారి గ్రహించే శక్తిని పెంపొందించుకోవడమే కాకుండా సమతుల్యానికి తగిన చర్యలు తీసుకుంటారని డాజిల్ డే ద్వారా ప్రతిఒక్కరు ఏ విధంగా ఉషారుగా ఉంటారో తెల్సుకోవడమే కాకుండా వివిధ కార్యకలాపాలను నిర్వర్తించే విధివిధానాలను కూడా తెలుసుకుంటారని చెప్పారు. డాజిల్ డేకు పాఠశాలలో చాలా విశిష్టత ఉందని దీని ద్వారా జీవితాన్ని చాలా గొప్పగా మల్చుకోవచ్చని చెప్పారు. ప్రత్యేకంగా పాఠశాలలోని తరగతి గదులను చాలా ఆకర్షనీయంగా అలంకరించి విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని పెంపొందించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఓ వండర్.. మై వండర్, మై లైఫ్ ఇస్ వండర్ఫుల్ %ఽ% భ్యూటివుల్ తదీతర నృత్యాలు చాలా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటాం

**అగ్నిప్రమాదంలో కాలిపోయిన షాపులను పునర్నిర్మానానికి కృషి చేస్తా**

**పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచన**

**ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించాలి**

**బాధిత కుటుంబాలకు 10 వేల వ్యక్తిగత ఆర్థిక సాయం**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

హుజూరాబాద్ జూలై 16(వాయిస్ టుడే): హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదంలో కాలిపోయిన చిరు వ్యాపారులకు అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. మంగళవారం అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడారు. అగ్ని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని, బీఆర్ఎస్ పార్టీ తరపున సంఘీభావం ప్రకటించారు. బాధితులు అధైర్య పడవద్దని సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్నారు. అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఆస్తి విలువను అంచనా వేయాల్సిందిగా అధికారులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా చిరు వ్యాపారుల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారుల దుకాణాలను పునర్నిర్మించడానికి తన వంతుగా వ్యక్తిగతంగా ఒక్కో బాధితునికి 10000 ఆర్థిక సాయం అందిస్తానన్నారు. అదేవిధంగా మూడు రోజుల్లోపు ప్రభుత్వం చొరవ తీసుకొని ఒక్కో షాపుకి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించాలని ఆయన అన్నారు. పునర్నిర్మానానికి ఎంత ఖర్చు అవుతుందో తెలుసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సంఘటనకు సంబంధించి షార్ట్ సర్క్యూట్ జరిగిందా లేక ఇంకెవరైనా కావాలనే చేశారో తెలుసుకోవాలని పోలీసు అధికారులను విజ్ఞప్తి చేశారు. కాగా అగ్ని ప్రమాదంలో షాపులు కాలిపోయిన విషయం తెలియడంతో సంధ్యానే మహిళ స్పృహ తప్పి పడిపోయింది. విషయం తెలుసుకున్న ఆమెను ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శించారు. అధైర్యపడవద్దని తప్పక అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, మొలుగు సృజన పూర్ణ చందర్, తాళ్లపల్లి శ్రీనివాస్, కేస్ రెడ్డి లావణ్య నర్సింగ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

